KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

## నేటి మాట

మీ కంటే ఎక్కువ తెలివి, బలం, సత్యం, జ్ఞానం ఇంకొకరికి ఉంటే కోపించి చిందులు తొక్కడం అవివేకం




-స్వామి వివేకానంద

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 110 | మంగళవారం 07 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-

# పగలు దంచే ఎండలు

# సాయంత్రం పిడుగుల వానలు



2 లో

**న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** ఏపీలో రానున్న రెండు రోజుల్లో వింతైన వాతావరణ పరిస్థితులు నెలకొననున్నట్లు సమాచారం. ఒకవైపు భానుడి భగభగలతో జనం అల్లాడుతుంటే, మరోవైపు అకస్మాత్తుగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. అయితే మధ్యాహ్నం తీవ్ర ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యే వాతావరణం సాయంత్రానికి వర్షం ఉరుములు, పిడుగులతో గర్జించనుంది. దక్షిణ కోస్తాంధ్ర, పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం, అలాగే రాయలసీమ పరిసరాల్లో విస్తరించి ఉన్న మరో ఆవర్తనం కారణంగా ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీనివల్ల సోమ, మంగళవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా మేఘావృతమైన వాతావరణం ఏర్పడి, అక్కడక్కడా పిడుగులు పడే ప్రమాదం ఉంది.

ఏపీలో ఎండల తీవ్రత కూడా రికార్డు స్థాయికి చేరుతోంది. ఆదివారం నమోదైన గణాంకాలను పరిశీలిస్తే.. మన్యం జిల్లా వీరఘట్టం, నెల్లూరుపాలెంలో అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రేణిగుంటలో 42.3డిగ్రీల, ఒంటిమిట్టలో 41.5 డిగ్రీల, పెదపారుపూడిలో 41.3 డిగ్రీల చొప్పున భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 40 డిగ్రీల పైబడిన ఉష్ణోగ్రతలు ఉండటంతో వడదెబ్బ తగలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## ఏప్రిల్ 10 నుంచి అసలైన సమ్మర్..!

## ప్రతాపం చూపించనున్న సూర్యుడు


2 లో

**న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** తెలంగాణలో ఇక ఎండల తీవ్రత భారీగా పెరగనుంది. గత కొద్దిరోజులుగా అక్కడక్కడా కురిసిన జల్లుల వల్ల వాతావరణం కొంత ప్రశాంతంగా ఉన్నప్పటికీ, ఏప్రిల్ 10 నుండి రాష్ట్రవ్యాప్తంగా 'అసలైన వేసవి' ప్రారంభం కాబోతోందని వాతావరణ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. రాబోయే పది రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది.

## శ్మశానంలో క్షుద్రపూజలు

- అప్పుల బాధలో ముగ్గురు
- మంత్రగాడి వింత సలహా
- రాగి రేకు పై అప్పుల జాబితా
- అర్ధరాత్రి శ్మశానంలో పూజలు
- గ్రామస్తులకు అనుమానం


2 లో

## నమ్మించి వంచించిన కిరాతకుడు

### 'నాన్న జాగ్రత్త' అంటూ యువ టీచర్ ఆత్మహత్య

- ప్రేమ పేరుతో మోసం
- పెళ్లి విషయం దాచిన యువకుడు
- నిజం తెలిసిన తర్వాత షాక్
- వ్యక్తిగత ఫోటోలతో బెదిరింపు
- రోజురోజుకు పెరిగిన వేధింపులు


2 లో

## ముంబైలో 'టాయ్ కారు' బాంబు కలకలం

### ఐసిస్, జైషే ఉగ్రవాదుల భారీ కుట్ర భగ్నం!



2 లో

**న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** దేశ ఆర్థిక రాజధాని ముంబై ని ఎవరూ ఊహించని విధంగా భారీ పేలుళ్లతో అతలాకుతలం చేసేందుకు ఉగ్రవాదులు వినూత్న కుట్రను మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అధికారులు భగ్నం చేశారు.

## ముఖ్యమంత్రికి షాకిచ్చిన సుప్రీంకోర్టు

### కుటుంబ సభ్యుల కాంట్రాక్టులపై సీబీఐ విచారణకు ఆదేశం




**న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** అరుణాచల్ ప్రదేశ్ సీఎం పెమా ఖండూకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు లో చుక్కెదురైంది. అధికార దుర్వినియోగానికి పాల్పడి, కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలకు భారీ ఎత్తున ప్రభుత్వ కాంట్రాక్టులను కట్టబెట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రాథమిక విచారణకు సుప్రీంకోర్టు ఇవాళ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది సోమవారం ఆదేశించింది. మొత్తం అక్రమాలపై ప్రాథమిక విచారణ జరిపి 16 వారాల్లోపు నివేదికను సమర్పించాలని సీబీఐని జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. విచారణకు సంబంధించిన ఎలాంటి రికార్డులు ధ్వంసం కాకుండా చూడాలని అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే గడిచిన పదేళ్లలో ఖండూ బంధువుల సంస్థలకు దక్కిన ప్రతి వర్క్ ఆర్డర్‌ను సీబీఐ క్షుణ్ణంగా పరిశీలించనుంది. రాష్ట్ర పోలీసులు ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించలేరని, కాబట్టి స్వతంత్ర దర్యాప్తు సంస్థ అయిన సీబీఐతో విచారణ జరిపించడం అవసరమని కోర్టు అభిప్రాయపడింది. ఈ పరిణామం అరుణాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

రూ.1,270 కోట్ల గోల్‌మాల్..?

సీఎం పెమా ఖండూ తన భార్య, తల్లి, సోదరులకు చెందిన సంస్థలకు సుమారు రూ.1,270 కోట్ల రూపాయల విలువైన పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టులను నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారని సీనియర్ అడ్వకేట్ ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో 2015 నుంచి 2025 మధ్య కాలంలో జరిగిన వివిధ రకాల కాంట్రాక్టుల కేటాయింపులపై లోతైన విచారణ జరగాలని ధర్మాసనం పేర్కొంది.

## బీజేపీలో చేరిన టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్

- ఢిల్లీలో ఘనంగా చేరిక
- వారానికే ఎక్స్ కేటగిరీ భద్రత
- సీఐఎస్ఎఫ్ సిబ్బంది నియామకం
- కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం
- భద్రతపై రాజకీయ చర్చ
- ప్రచారానికే పరిమితమైన పేస్



2 లో

# ట్రంప్ డెడ్‌లైన్ టెన్షన్

## 45 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం కుదిరేనా?

- యుద్ధ ముప్పు పెరుగుతోంది
- గడువు పొడిగించిన ట్రంప్
- ఇరాన్‌పై కఠిన హెచ్చరికలు
- శాంతి ఒప్పందం సందిగ్ధం
- మధ్యవర్తుల ముమ్మర ప్రయత్నాలు
- హోర్ముజ్ జలసంధి కీలకం
- అమెరికా-ఇజ్రాయెల్ దాడుల సూచనలు
- గల్ఫ్‌లో ఉద్రిక్త పరిస్థితులు



మిగతాది 2 లో

**న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** పశ్చిమాసియా మరో భారీ యుద్ధం అంచున నిలబడింది. ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరిన వేళ, 45 రోజుల పాటు తాత్కాలిక 'సీజ్ ఫైర్' ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు అంతర్జాతీయ మధ్యవర్తులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే, ఈ ఒప్పందం కుదిరేందుకు మరింత సమయం పడుతుందని.. మరోవైపు జరగాల్సిన నష్టం జరిగిపోతోందని దౌత్య వర్గాలు పేర్కొంటున్నాయి.

ట్రంప్ హెచ్చరిక.. గడువు పొడిగింపు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువును మరో 20 గంటలు పొడిగించారు. కొత్త డెడ్‌లైన్ ప్రకారం, అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 8 గంటల లోపు ఇరాన్ ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుంది. 'ఒప్పందం కుదరకపోతే, ఇరాన్‌లోని ప్రతి పవర్ ప్లాంట్, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తాం. వారిపై నరకం కురుస్తుంది' అని ట్రంప్ 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో భయంకరమైన హెచ్చరికలు జారీ చేశారు.

రెండంచెల శాంతి ప్రణాళిక: ప్రస్తుతం ఇరాన్-అమెరికా చర్చల్లో కీలక ప్రతిపాదనలు ఉన్నాయి. అందులో ముఖ్యంగా 45 రోజుల పాటు తాత్కాలికంగా యుద్ధాన్ని నిలిపివేయడం. ఈ సమయంలో శాశ్వత శాంతి కోసం చర్చలు జరపడం లాంటి విషయాలు డిస్కస్ చేయనున్నారు. అదేవిధంగా హోర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవడం, ఇరాన్ వద్ద ఉన్న యురేనియం నిల్వలను తగ్గించడంపై తుది ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా చూస్తోంది

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

### కార్యకర్తలకు ప్రధాని మోదీ స్పెషల్ విషెస్


2 లో

**న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలకు ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా స్పెషల్ విషెస్ చెప్పారు. దశాబ్దాలుగా పార్టీ ఎదుగుదల కోసం అంకితభావంతో పనిచేసిన కోట్లాది మంది కార్యకర్తల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. 'దేశవ్యాప్తంగా ఉన్న బీజేపీ కార్యకర్తలకు స్థాపనా దినోత్సవ శుభాకాంక్షలు.

## యూపీలో భారీ ఉగ్ర కుట్ర భగ్నం..

### నలుగురు అనుమానితులు అరెస్ట్

- ఉత్తరప్రదేశ్‌లో ఉగ్ర కుట్ర భగ్నం
- నలుగురు అనుమానితుల అరెస్ట్
- రైల్వే ట్రాక్‌లు, షోరూమ్‌లు లక్ష్యం
- ఏటీఎస్ దర్యాప్తులో కీలక విషయాలు
- ఐఎస్ఐ లింకులు బయటపాటు


2 లో

## పసి ప్రాణంపై మాజీ జవాన్ పైశాచికం




**న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** మనుషుల్లో రోజురోజుకు మానవత్వం చచ్చిపోతోంది. తాము ఏం చేస్తున్నామనే విచక్షణ లేకుండా ప్రవర్తిస్తూ మానవ జాతికే మచ్చ తెస్తున్నారు. అచ్చం అలాంటి ఘటన తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనా జిల్లాలో వెలుగుచూసింది.

# ఏప్రిల్ 10 నుంచి అసలైన సమ్మర్..! ప్రతాపం చూపించనున్న సూర్యుడు



**న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** తెలంగాణలో ఇక ఎండల తీవ్రత భారీగా పెరగనుంది. గత కొద్దిరోజులుగా అక్కడక్కడా కురిసిన జల్లుల వల్ల వాతావరణం కొంత ప్రశాంతంగా ఉన్నప్పటికీ, ఏప్రిల్ 10 నుండి రాష్ట్రవ్యాప్తంగా 'అసలైన వేసవి' ప్రారంభం కాబోతోందని వాతావరణ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. రాబోయే పది రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడు ప్రతాపం చూపనున్నాడు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

ముఖ్యంగా సింగరేణి ప్రాంతాల్లో ఎండలు భీకరంగా ఉండనున్నాయని, 41°C నుండి 43°C వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ఇక రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కూడా ఎండల ప్రభావం గట్టిగానే ఉండబోతోంది. నగరంలో 'హీట్ ఐలాండ్' ప్రభావంతో ఉష్ణోగ్రతలు 40°C మార్కును చేరుకోనున్నాయని సమాచారం. అయితే తీవ్రమైన వేడి కారణంగా స్థానికంగా ఏర్పడే అల్పపీడన ద్రోణుల వల్ల అక్కడక్కడా ఉరుములతో కూడిన వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉంది. అయితే, ఈ వర్షాలు కేవలం కొద్దిసేపు మాత్రమే ఉపశమనాన్ని ఇస్తాయని, భూమిలో వేడి పెరగడం వల్ల వర్షం పడిన తర్వాత ఉక్కపోత మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పసి ప్రాణంపై మాజీ జవాన్ పైశాచికం

మొదటి పేజీ తరువాయి

కేవలం కొన్ని జామకాయలు దొంగిలించిందనే నెపంతో ఒక చిన్నారిపై ఓ మాజీ ఆర్మీ ఉద్యోగి అత్యంత క్రూరంగా ప్రవర్తించాడు. ఆ బాలికను కుక్కను కట్టేసినట్లు గొలుసులతో బంధించి, కర్రతో చితకబాదాడు. ఈ అమానుషానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.

స్థానికుల సమాచారం ప్రకారం.. ఓ మాజీ సైనిక ఉద్యోగి తమ తోటలో అభంశుభం తెలియని ఓ బాలిక జామకాయలు కోసిందన్న కోపంతో ఇంట్లోకి పట్టుకొచ్చాడు. శిక్షాస్మృతిని మరిచిపోయి, తనే న్యాయ నిర్ణేతలా వ్యవహరించాడు. బాలిక రెండు చేతులను, కాళ్లను గొలుసులతో కలిపి తాళం వేశాడు. భయంతో వణికిపోతున్న ఆ చిన్నారిని కనికరించకుండా కర్రతో పదే పదే కొట్టాడు. నిందితుడు చేస్తున్న ఈ పైశాచికాన్ని కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వీడియోలో ఆ బాలిక గొలుసులతో బంధించబడి ఉండటం, నిందితుడు ఆమెను బెదిరిస్తూ కొడుతుండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు 'ఒక మాజీ సైనికుడివై ఉండి ఇలాగేనా ప్రవర్తించేది?' అంటూ నిందితుడిపై విరుచుకుపడుతున్నారు. అయితే, ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఉనా పోలీసులు తక్షణమే స్పందించారు. వీడియో ఆధారంగా నిందితుడిని గుర్తించి, అతనిపై బాలల హక్కుల పరిరక్షణ చట్టం, ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నట్లుగా పోలీసులు ధృవీకరించారు. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించి, కౌన్సెలింగ్ ఏర్పాటు చేశారు.

# ట్రంప్ డెడ్‌లైన్ టెన్షన్ 45 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం కుదిరేనా?

మొదటి పేజీ తరువాయి

పాకిస్థాన్, ఈజిప్ట్ మధ్యవర్తిత్వం: పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ దేశాలు ఇరాన్, అమెరికా చర్చల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ట్రంప్ రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఫోన్‌లో మాట్లాడినట్లుగా తెలుస్తోంది. అయితే, ఇస్లామాబాద్‌లో అమెరికా అధికారులతో నేరుగా భేటీ అయ్యేందుకు ఇరాన్ నిరాకరించింది. అమెరికా ప్రతిపాదనలు తమకు అంగీకారయోగ్యం కాదని ఇరాన్ స్పష్టం చేసింది. ఒకవేళ చర్చలు విఫలమైతే, అమెరికా-ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ ఇంధన వనరులపై దాడులు చేసే అవకాశం ఉంది. దీనికి ప్రతికారంగా గల్ఫ్ దేశాల్లోని చమురు క్షేత్రాలు, నీటి శుద్ధి ప్లాంట్లపై దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరిస్తోంది. హార్ముజ్ జలసంధిలో పరిస్థితులు మునుపటిలా ఉండబోవని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ హెచ్చరించడం ఆందోళన కలిగిస్తోంది.


# బీజేపీలో చేరిన టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్

న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పశ్చిమ బెంగాల్‌లో నువ్వానేనా? అన్నట్టుగా ఎన్నికల ప్రచారం జరుగుతోంది. అధికార టీఎంసీ-బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇలాంటి తరుణంలో ఇటీవల టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ బీజేపీలో చేరారు. ఢిల్లీలో కేంద్రమంత్రుల సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు.

తాజాగా లియాండర్ పేస్‌కు కేంద్రం అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎక్స్-కేటగిరీ భద్రత కల్పించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఎక్స్ కేటగిరీ భద్రతను కల్పించడంతో పాటు రక్షణ కోసం సీఐఎస్ఎఫ్ సిబ్బందిని నియమించింది. పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో పెరుగుతున్న రాజకీయ కార్యకలాపాల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. బీజేపీలో చేరిన వారం రోజులకే కేంద్రం ఇంత భద్రత కల్పించడంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

లియాండర్ పేస్ బీజేపీలో చేరక ముందు తృణమూల్ కాంగ్రెస్‌లో ఉండేవారు. అయితే పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతో ఎన్నికల సమయంలో బీజేపీలో చేరారు. అయితే ఈ ఎన్నికల్లో పేస్‌కు సీటు కేటాయించలేదు. కేవలం ప్రచారం చేస్తున్నారు.

# లవర్ తో భార్య జంప్.. పట్టుకుని కత్తితో పొడిచి చంపిన భర్త



న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రియుడితో పారిపోయిన భార్యను పట్టుకుని కిరాతకంగా చంపాడో భర్త. ఈ దారుణం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో చోటు చేసుకుంది. జహీరాబాద్ కు చెందిన కవిత (29), సిద్దారెడ్డి భార్యభర్తలు. కవితకు పవన్ రెడ్డి అనే మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ క్రమంలో గత నెల 27న తన ప్రియుడు పవన్‌తో కలిసి కవిత పారిపోయింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కవిత అదృశ్యమైనట్లు మార్చి 30న జహీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు మొదలు పెట్టిన పోలీసులు జడ్చర్లలో ప్రియుడు పవన్‌తో కలిసి కవిత ఉన్నట్లు గుర్తించారు.

తీసుకువస్తుండగా ఎటాక్: దీంతో కవితను తిరిగి జహీరాబాద్ తీసుకువచ్చేందుకు పోలీసులు జడ్చర్ల బయలుదేరారు. పోలీసులతో పాటు భర్త సిద్ధారెడ్డి సైతం వెళ్లాడు. అక్కడి నుంచి కవితను తీసుకుని కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. అయితే భార్య చేసిన పనికి లోలోపల రగిలిపోతున్న సిద్ధారెడ్డి సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది సమీపంలోకి కారు రాగానే ఒక్కసారిగా తన వద్ద ఉన్న కత్తితో భార్యపై దాడి చేశాడు. కవిత గొంతులో కత్తితో పొడిచాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కవితను ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించేలోపే ఆమె మృతి చెందింది. ఈ హత్య ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# క్రికెట్ విషయంలో వివాదం.. విశాఖలో యువకుడి దారుణ హత్య

న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): క్రికెట్ విషయంలో తలెత్తిన ఓ వివాదం యువకుడి దారుణ హత్యకు దారి తీసిన ఘటన విశాఖపట్నంలో వెలుగు చూసింది.. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడిని కత్తితో పొడిచి హతమార్చిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు పెదగదిలి కొండవాలుకు చెందిన డిగ్రీ విద్యార్థి డోల అజిత్ (23)గా గుర్తించారు. సమాచారం ప్రకారం, క్రికెట్ ఆట విషయంలో అజిత్ మరియు కిషోర్ అనే వ్యక్తి మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. గతవారం పోలమాంబ పండుగ సమయంలో కూడా ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో నిన్న రాత్రి మద్యం మత్తులో ఉన్న కిషోర్, పెదగదిలి జంక్షన్ వద్ద అజిత్‌ను కలుసుకుని మళ్లీ గొడవకు దిగాడు. ఈ గొడవలో ఆగ్రహానికి గురైన కిషోర్ కత్తితో అజిత్‌ను పొడిచి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన అజిత్‌ను కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అజిత్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో కుటుంబంలో విషాదం నెలకొంది. ఇక, ఘటన అనంతరం నిందితుడు కిషోర్ స్వయంగా ఆరిలోవ పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# యూపీలో భారీ ఉగ్ర కుట్ర భగ్నం.. నలుగురు ఉగ్ర అనుమానితులు అరెస్ట్



న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఉత్తరప్రదేశ్‌లో భారీ ఉగ్ర కుట్రను యూపీ ఏటీఎస్ భగ్నం చేసింది. రైల్వే ట్రాక్‌లు, షోరూమ్‌లు లక్ష్యంగా ఉత్తరప్రదేశ్‌లో భారీగా కుట్రకు ప్రణాళిక రచించిన ముఠాను ఏటీఎస్ సంస్థ వలపన్ని పట్టుకుంది. నలుగురు అనుమానితులను అరెస్ట్ చేసింది. మీరట్, నోయిడా నివాసులైన సాకిబ్ అలియాస్ డెవిల్, అరబాబ్, లోకేష్ పండిట్ అలియాస్ పాప్లా, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్‌లను అరెస్టు చేశారు. వీళ్లంతా పాకిస్థాన్ ఐఎస్ఐ కనుసన్నల్లో నడుస్తున్నట్లుగా గుర్తించింది.

లక్నో, మీరట్‌తో సహా పలు నగరాల్లోని రైల్వే ట్రాక్‌ల వెంబడి ఉన్న కార్ షోరూమ్‌లు, గ్యాస్ సిలిండర్లతో నిండిన ట్రక్కులు, సిగ్నల్ బాక్సులను లక్ష్యంగా చేసుకుని పేల్చేసేందుకు ముఠా సన్నాహాలు చేస్తున్నట్లు ఆధారాలు సేకరించింది. నిప్పుపెట్టి, భయాందోళనలు సృష్టించడం వీరి లక్ష్యంగా తెలిపింది. సాకిబ్ అలియాస్ డెవిల్ ద్వారా ముఖ్యమైన స్థావరాలపై నిఘా పెట్టినట్లుగా దర్యాప్తులో వెల్లడైంది. ఫొటోలు, వీడియోలు పంపే నెట్‌వర్క్‌లో లోకేష్ పండిట్ అలియాస్ పాప్లా, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్ వంటి వారు పాలుపంచుకున్నారు. డబ్బు ఆశతో భారీ దాడికి ప్లాన్ చేసినట్లుగా కనిపెట్టింది.

మార్చి 4వ తేదీన బిజ్నోర్‌లో ఒక పికప్ వాహనానికి నిప్పంటించినట్లు కూడా దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఘటనకు సాకిబ్ అలియాస్ డెవిల్ ముఠానే పాల్పడినట్లుగా తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోను టెలిగ్రామ్ ద్వారా పాకిస్థాన్‌లో ఉన్న ఒక ఐఎస్ఐ హ్యాండ్లర్‌కు పంపారు. పాకిస్థాన్‌లో ఉన్న ఐఎస్ఐ హ్యాండ్లర్, పలు ముఖ్యమైన కంటోన్మెంట్ ప్రాంతాలు, సైనిక కదలికలు, కీలకమైన స్థావరాల గూగుల్ లొకేషన్ల స్క్రీన్ రికార్డింగ్‌లను పంపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. దీని తర్వాత లక్ష్యంగా చేసుకున్న ప్రదేశాల రెక్కీకి సంబంధించిన ఫోటోలు, వీడియోలను అభ్యర్థించడం జరిగినట్లుగా కనిపెట్టింది.

బదులుగా ఐఎస్ఐ హ్యాండ్లర్.. సాకిబ్ అలియాస్ డెవిల్ పేర్కొన్న బ్యాంకు ఖాతాలకు క్యూఆర్ కోడ్‌ల ద్వారా డబ్బు పంపేవాడు. మొబైల్ ఫోన్ దర్యాప్తు సమయంలో యూపీ ఏటీఎస్ మీరట్, అలీగఢ్, ఘజియాబాద్‌లోని పలు కార్ షోరూమ్‌ల వీడియోలను కూడా కనుగొంది. లక్ష్యాలను ఛేదించడానికి ముందే ఈ వీడియోలను ఐఎస్ఐ హ్యాండ్లర్‌కు పంపేవారు. సాకిబ్ అలియాస్ డెవిల్ సోషల్ మీడియాలో ఆయుధాల రీళ్లను పోస్ట్ చేసినట్లు కూడా దర్యాప్తులో కనుగొన్నారు.

## మూడేండ్ల పసికందుపై గ్యాంగ్‌రేప్!.. బీహార్‌లో ఘోరం

న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): బీహార్‌లోని పాట్నాలో అత్యంత హేయమైన ఘటన చోటుసుకున్నది. డ్రగ్స్‌కు బానిసైన 22 ఏండ్ల యువకుడు, మరో ఇద్దరు కలిసి.. మేనకోడలైన మూడేండ్ల బాలికపై గ్యాం గ్‌రేప్‌నకు పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి చోటుచేసుకున్న ఈ ఘటనలో బాధిత బాలికకు పాట్నాలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స అందిస్తున్నామని, దోషులకు కఠిన శిక్షపడేలా చూస్తామని జిల్లా పోలీస్ ఉన్నతాధికారి రంజన్‌కుమార్ ఆదివారం విలేకర్లకు తెలిపారు.

ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని, ఎఫ్ఎస్ఎల్ బృందం నుంచి వచ్చే నివేదిక ఆధారంగా తదుపరి దర్యాప్తు ఉం టుందన్నారు. బాలిక తల్లి పోలీసులకు తెలిపిన సమాచారం ప్రకారం, డ్రగ్స్‌కు బానిసైన నిందితుడు నిద్రిస్తున్న బాలికను చెట్లపొదల్లోకి ఎత్తుకెళ్లి దారుణానికి పాల్పడినట్టు చెప్పింది. బాలిక అరుపులతో చుట్టుపక్కల వాళ్లు అప్రమత్తమవడంతో బాలికను అక్కడే వదిలేసి ప్రధాన నిందితుడు సహా, అతడి స్నేహితులు ఘటనాస్థలం నుంచి పారిపోయారు. బాలికను గుర్తించిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

# కోల్‌కతానూ టార్గెట్ చేస్తాం

న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): భవిష్యత్‌లో భారత్ తమపై ఏదైనా దాడులకు పాల్పడితే కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని, ప్రతి దాడులను ఆ ప్రాంతం వరకు తీసుకుని వెళ్తామని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి ప్రేలాపనలు చేశారు. తన స్వస్థలం సియాల్‌కోట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనా కొంతమంది మృతదేహాలను పడేసి, వారు ఉగ్రవాదులేనని నమ్మించేలా భారత్ బూటకపు ఆపరేషన్ రూపొందించినట్టు నివేదికలు ఉన్నాయని ఆరోపించారు. ఇరాన్ యుద్ధాన్ని అవకాశంగా తీసుకుని పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇటీవల భారత్ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ హెచ్చరికలపై ఖవాజా ఇప్పటికే తన అక్కసు వెళ్లగక్కారు.

## ఈ నెల 25న కొత్త పార్టీ.. డీటీ నాయక్‌తో కవిత భేటీ



న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో కల్వకుంట్ల కవిత తన కసరత్తు వేగవంతం చేశారు. ఈ మేరకు ప్రముఖులతో సమావేశమై కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో సోమవారం రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత అక్కడ మర్యాదపూర్వకంగా ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో సమావేశమయ్యారు. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు, తెలంగాణలో బంజారా సమాజం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆరా తీశారు. బంజారా ప్రముఖులు తాము ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీకి సలహాలు, సూచనలు అందజేయాలని ఈ సందర్భంగా కవిత కోరారు. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారికి తాము ఏర్పాటు చేయబోయే పార్టీలోకి స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని.. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలకు బంజారా సమాజానికి సముచిత అవకాశాలు ఇస్తామని కవిత హామీ ఇచ్చారు.

# ముంబైలో 'టాయ్ కారు' బాంబు కలకలం ఐసిస్, జైషే ఉగ్రవాదుల భారీ కుట్ర భగ్నం!

మొదటి పేజీ తరువాయి

రిమోట్ కంట్రోల్‌తో నడిచే బొమ్మ కార్లలో పేలుడు పదార్థాలను అమర్చి, రద్దీగా ఉండే ప్రాంతాల్లో పేల్చాలని ప్లాన్ చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నిందితుల నుంచి పేలుడు పదార్థాలను అమర్చేందుకు సిద్ధం చేసిన ఎలక్ట్రానిక్ బోర్డులు, పదుల సంఖ్యలో రిమోట్ కంట్రోల్ ద్వారా నడిచే వాహనాలను సైతం స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించే నిషేధిత వీడియోలు, పుస్తకాలను సైతం సీజ్ చేశారు. అయితే, నిందితులు ముంబైలోని ప్రముఖ రైల్వే స్టేషన్లు, మతపరమైన ప్రదేశాలు, షాపింగ్ మాల్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ పేలుళ్లకు పథకం రచించారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లను పరిశీలిస్తున్న అధికారులు, ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎంతమంది ఉన్నారనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ ఘటనతో ముంబై పోలీసులు నగరం అంతటా హై అలర్ట్ ప్రకటించారు.

కుట్ర వెనుక విదేశీ హస్తం..?

అరెస్ట్ అయిన నిందితులకు నిషేధిత ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, ఐసిస్ తో సంబంధాలు ఉన్నట్లుగా ప్రాథమిక విచారణలో తేలింది. వీరు సోషల్ మీడియా ద్వారా విదేశాల్లోని తమ హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లుగా ఏటీఎస్ గుర్తించింది. ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు చిన్నపిల్లలు ఆడుకునే 'టాయ్ కార్ల'ను బాంబులుగా మార్చే సాంకేతికతను వీరు నేర్చుకున్నట్లుగా విచారణలో బట్టబయలైంది.

## పగలు దంచే ఎండలు.. సాయంత్రం పిడుగుల వానలు

మొదటి పేజీ తరువాయి

సోమవారం పోలవరం జిల్లా చింతూరు, ఎన్టీఆర్ జిల్లాలోని జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో వేడి గాలులు వీచే అవకాశం కూడా ఉందని తెలిపారు.

ఇక ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉత్తర కోస్తా, మన్యం ప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు పడవచ్చు. అయితే, వర్షం పడే సమయంలో పిడుగుల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. వర్ష సూచన ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత తగ్గదని అధికారులు పేర్కొన్నారు.

# శ్మశానంలో క్షుద్రపూజలు.. మంత్రగాడి మాయమాటలు నమ్మి అడ్డంగా దొరికిపోయిన వైనం

న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): అప్పుల ఊబి నుంచి గట్టెక్కేందుకు కొందరు వ్యక్తులు అడ్డదారులు తొక్కి అభాసుపాలయ్యారు. కష్టపడి అప్పులు తీర్చాల్సింది పోయి, మూఢనమ్మకాలతో శ్మశానంలో క్షుద్రపూజలు చేస్తూ స్థానికులకు దొరికిపోయిన ఘటన జోగులాంబ గద్వాల్ జిల్లా నది అగ్రహారం పరిధిలో కలకలం రేపింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఓ మంత్రగాడిని ఆశ్రయించగా, అతను వింత సలహా ఇచ్చాడు. ఒక రాగి రేకు పై బాకీ ఉన్న అప్పుల వివరాలన్నీ రాసి, దానిని శ్మశానంలోని సమాధి వద్ద పాతిపెట్టి ప్రత్యేక పూజలు చేస్తే అప్పుల బాధలన్నీ మాయమవుతాయని నమ్మబలికాడు.

మంత్రగాడి మాటలను గుడ్డిగా నమ్మిన సదరు వ్యక్తులు, నది అగ్రహారం సమీపంలోని శ్మశానవాటికలో అర్ధరాత్రి వేళ క్షుద్ర పూజలు నిర్వహించడం మొదలుపెట్టారు. వీరి కదలికలను గమనించిన స్థానికులు, శ్మశానంలో పూజలు నిర్వహిస్తున్న వారిని చుట్టుముట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆగ్రహంతో వారిపై దేహశుద్ధి చేసి, అనంతరం పోలీసులకు అప్పగించారు. ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి మంత్ర తంత్రాలను, మూఢనమ్మకాలను నమ్మి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ ఆవిర్భావ దినోత్సవం.. కార్యకర్తలకు ప్రధాని మోడీ స్పెషల్ విషెస్

మొదటి పేజీ తరువాయి

'ఇండియా ఫస్ట్' అనే సిద్ధాంతంతో మన పార్టీ ఎల్లప్పుడూ సమాజ సేవలో అగ్రభాగాన నిలుస్తోంది. నిస్వార్థ సేవ, అచంచలమైన అంకితభావం, సుపరిపాలన పట్ల ఉన్న మక్కువ మా కార్యకర్తల సొంతం' అని ప్రధాని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్షేత్రస్థాయి కార్యకర్తలు అలుపెరగని కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు.

బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్ని తన దార్శనికతకు కేంద్ర బిందువుగా ఉంచుకుంటుందని ప్రధాని స్పష్టం చేశారు. కేంద్రంలోనూ, వివిధ రాష్ట్రాల్లోనూ బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఇది ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని తెలిపారు. 'వికసిత భారతాన్ని నిర్మించాలనే సంకల్పానికి బీజేపీ కట్టుబడి ఉంది. మనందరి సమిష్టి కృషితో ఈ విజన్ ముందుకు సాగాలి. భారతదేశాన్ని పురోగతి, శ్రేయస్సులో కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు.

# నమ్మించి వంచించిన కిరాతకుడు 'నాన్న జాగ్రత్త' అంటూ యువ టీచర్ ఆత్మహత్య



న్యూస్ డెస్క్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తనకు ముందే పెళ్లయిన విషయాన్ని దాచిపెట్టి ఓ కిరాతకుడు ఆడిన ఆటలో ఓ యువ టీచర్ ఉరేసుకుని ప్రాణాలు తీసుకున్న ఘటన మార్కాపురం జిల్లా పామూరు మండల పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు అయ్యవారిపల్లికి చెందిన మాధవి (24) స్థానికంగా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. ఈ క్రమంలో నాగూర్ భాష అనే యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. అయితే, నాగూర్ భాష కు ఇదివరకే వివాహం అయినట్లుగా మాధవికి ఆలస్యంగా తెలిసింది. నిజం తెలుసుకున్న ఆమె, అతడి దూరం పెట్టాలని నిర్ణయించింది.

అయితే, మాధవి తనను దూరం పెడుతోందన్న కోపంతో నాగూర్ భాష రాక్షసుడిలా మారాడు. వారిద్దరూ కలిసి ఉన్న సమయంలో తీసుకున్న వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పెడతానని, పరువు తీస్తానని బెదిరించడం మొదలుపెట్టాడు. ఆ వేధింపులు రోజురోజుకు ఎక్కువ కావడంతో మనస్తాపానికి గురైన మాధవి, ఆత్మహత్యే శరణ్యమని భావించింది. ఆత్మహత్యకు ముందు మాధవి తన చేతిపై 'నాన్న జాగ్రత్త' అని పెన్నుతో రాసుకుని తన గదిలో ఉరి వేసుకుంది. తన తర్వాత తన తండ్రి ఒంటరి అవుతాడనే ఆవేదనతో ఆమె చేసిన ఆ చివరి అక్షరాలు ప్రతి ఒక్కరినీ కన్నీరు పెట్టిస్తున్నాయి. కుటుంబ సభ్యులు గమనించే లోపే ఆమె ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ క్రమంలోనే మాధవి మృతికి కారణమైన నాగూర్ భాషపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. ఒక ఆడపిల్ల జీవితంతో ఆడుకుని, ఆమె చావుకు కారణమైన వ్యక్తిని వదలకూడదని గ్రామస్థులు సైతం డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## నవాబుపేట్ పులుమామిడి గ్రామంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



నవాబుపేట్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): బిజెపి మండల ఉపాధ్యక్షుడు సిహెచ్ లక్ష్మణ్ గారి ఆధ్వర్యంలో ఈ రోజు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం. జెండా ఆవిష్కరించడం జరిగింది దేశ సేవే ధర్మంగా, జాతీయతే శక్తిగా, అభివృద్ధే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ బీజేపీ. అని అన్నారు సాధారణ కార్యకర్త కూడా దేశ నాయకుడిగా ఎదగగలడని ప్రపంచానికి చూపిన పార్టీ బీజేపీ. పేదల సంక్షేమం, దేశ భద్రత, సాంస్కృతిక గౌరవం – ఈ మూడు సిద్ధాంతాలతో దేశాన్ని ముందుకు తీసుకెళ్తోంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో భారత్ ప్రపంచంలో గర్వంగా నిలబడుతోంది. తెలిపారు.బీజేపీ అంటే కుటుంబ రాజకీయాలు కాదు... కష్టపడే కార్యకర్తల పార్టీ. అని చెప్పడం జరిగింది. మనందరం కలిసి "సబ్కా సాథ్ –సబ్కా వికాస్ – సబ్కా విశ్వాస్" సిద్ధాంతంతో దేశాభివృద్ధికి కృషి చేద్దాం. భారత్ మాతా కి జై వందే మాతరం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సంగీతం చంద్రకాంత్ మరియు ఉపాధ్యక్షులు సిహెచ్ లక్ష్మణ్ పాండురంగారెడ్డి నర్సింలు వడ్ల చారి గౌస్ ఇతర నాయకులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది.

## గ్రామ అభివృద్ధిలో సరికొత్త అధ్యాయం

### రాంపూర్ గ్రామ ప్రజల కల సాకారం



గీసుకొండ, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాంపూర్ గ్రామ అభివృద్ధి దిశగా మరో కీలక మైలురాయిని సాధించింది. ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న నూతన గ్రామ పంచాయితీ భవనం నిర్మాణం విజయవంతంగా పూర్తై, సోమవారం నాడు ఘనంగా ప్రారంభించబడింది. గతంలో శిథిలావస్థకు చేరుకున్న పాత పంచాయితీ భవనం స్థానంలో, కేవలం మూడు నెలల స్వల్ప కాలంలోనే అత్యాధునిక సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించడం విశేషంగా నిలిచింది. ఈ భవనం నిర్మాణం గ్రామ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించే దిశగా కీలక పాత్ర పోషించనుంది. ఈ నిర్మాణం వెనుక సర్పంచ్ రడం భరత్ కుమార్ పట్టుదల, కృషి, దూరదృష్టి ప్రధాన పాత్ర పోషించాయి. గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపిన నిబద్ధతతో పాటు, పనులను వేగవంతంగా పూర్తి చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్తులందరి సహకారం కూడా ఎంతో కీలకంగా నిలిచింది. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గ్రామ ప్రజలు భారీగా హాజరై ఈ ఆనందాన్ని పంచుకున్నారు. కొత్త పంచాయితీ భవనం ద్వారా గ్రామానికి అవసరమైన పరిపాలనా సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ రడం భరత్ ని, సహకరించిన నాయకులను, గ్రామస్తులను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో రాంపూర్ గ్రామం మరింత అభివృద్ధి సాధించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇనుగుర్తిలో చలివేంద్రం ఏర్పాటు



ఇనుగుర్తి, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): వేసవికాలంలో ఇనుగుర్తి మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నాల ప్రశాంత్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై కరుణాకర్, గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ సోమవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య నద్దునూరి ప్రశాంత్, రాములు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఆకులవారి ఘనపురం ఆశ్రమ పాఠశాలలో అధ్వాన్న పరిస్థితులు - విద్యార్థుల ప్రాణాలకు ముప్పు

ములుగు, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఏటూరునాగారం ఆకులవారి ఘనపురం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. పాఠశాలలో మౌలిక వసతుల లేమితో విద్యార్థులు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు ఆరోపించారు.సోమవారం ఐటిడిఏ అధికారులకు





వినతిపత్రం సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడిన నాయకులు, పాఠశాలలో రెండు గదుల్లో వర్షం పడితే గోడల ద్వారా విద్యుత్ షాక్ వచ్చే పరిస్థితి ఉందని వెల్లడించారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.పాఠశాలలో డైనింగ్ హాల్ లేకపోవడంతో గిరిజన విద్యార్థులు ఎండలో, వానలో ఆరుబయటే భోజనం చేయాల్సి వస్తోందని తెలిపారు. అలాగే బాత్రూమ్స్ సదుపాయం లేకపోవడం, సెప్టిక్ ట్యాంక్ నిండిపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.ఇదిలా ఉండగా, గిరిజన పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వస్తున్నప్పటికీ, ఆకులవారి ఘనపురం పాఠశాలలో కాంపౌండ్ వాల్,




సిమెంట్ ఫ్లోరింగ్, విరిగిన కిటికీల మరమ్మతులు చేపట్టకపోవడం పట్ల అనుమానం వ్యక్తం చేశారు. నిధుల మళ్లింపు జరుగుతోందా అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. తాగునీటి సరఫరా కూడా సరిగా లేక విద్యార్థులు తాగునీటికీ నోచుకోలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

తుడుందెబ్బ డిమాండ్లు: పాఠశాలలో విద్యుత్ వైరింగ్‌ను తక్షణమే మార్చాలి డైనింగ్ హాల్ నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలి బాత్రూమ్స్, సెప్టిక్ ట్యాంక్, కాంపౌండ్ వాల్ పనులు వెంటనే ప్రారంభించాలి

ఈ సమస్యలను వారం రోజుల్లోగా పరిష్కరించకపోతే, ఐటిడిఏ కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు గిరిజన గ్రామాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తుడుందెబ్బ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి వట్టం జనార్దన్, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి కొమరం లక్ష్మికాంత, చెర్ప లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య, ఉపాధ్యక్షులు ఎట్టి రాజబాబు, మండల అధ్యక్షులు తాటి నీలాద్రి, కోరం సుధాకర్, ఈసం పణికుమార్, తాటి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా బీజేపీ

### శ్యామా ప్రసాద్ ముఖర్జీ, వాజ్‌పేయి ఆశయాలే స్ఫూర్తి. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

### ఖమ్మం జిల్లాలో వైభవంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



ఖమ్మం, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. పార్టీ ఆవిర్భవించిన చారిత్రాత్మక దినాన్ని పురస్కరించుకుని, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, వక్కలంక సుబ్రహ్మణ్యం, మండడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, నకరికంటి వీరభద్రం, లక్ష్మీనారాయణ, రవి గౌడ్, వీరభద్ర ప్రసాద్, ఆర్.వి.ఎస్ యాదవ్, దార్ల మల్లేశ్వరి, మణి, వెంకటనారాయణ, రుద్రగాని మాధవ్ తదితరులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంతో పాటు నగరంలోని రోటరీ నగర్, ఖానాపురం, గట్టయ్య సెంటర్, రాపర్తి నగర్, కాల్వొడ్డు మరియు కొనిజర్ల మండలం అనంతారం గ్రామాలలో కూడా పార్టీ జెండాను ఎగురవేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కోట్లాది మంది కార్యకర్తల నిస్వార్థ త్యాగం మరియు అంకితభావం వల్లే బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగిందని కొనియాడారు. సామాన్య కార్యకర్తలే బలగంగా, దేశహితమే పరమావధిగా ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం నేడు ప్రపంచ రాజకీయ యవనికపై అగ్రస్థానానికి చేరుకుందని రాంచందర్ రావు గుర్తు చేశారు. నాడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పేయి వేసిన పటిష్ట పునాదులపై నేడు పార్టీ అప్రతిహతంగా దూసుకుపోతోందని వారు పేర్కొన్నారు. కేవలం ఎన్నికల విజయం కోసమే కాకుండా సామాజిక మార్పు కోసం, అంత్యోదయ సిద్ధాంతంతో పేదల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని, సామాన్య కార్యకర్తలకు సైతం ఉన్నత పదవులు అందిస్తూ ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేస్తోందని వివరించారు. తెలంగాణలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త ప్రజల గొంతుకగా మారి పోరాడాలని నెల్లూరి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో బీజేపీ కార్యకర్తలు ముందుండాలని, సామాన్యులకు భరోసా కల్పించాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం నేడు స్వయం సమృద్ధమైన, దృఢమైన దేశంగా మారుతోందని, 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా భాగస్వామి కావాలని దిశానిర్దేశం చేశారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తెలంగాణ రాష్ట్రం ఈ ప్రయాణంలో కీలక పాత్ర పోషించాలని నాయకులు పిలుపునిచ్చారు.

## భట్టి పాదయాత్ర తెలంగాణ రాజకీయాల్లో చారిత్రాత్మకం

### నూతి సత్యనారాయణ గౌడ్





ఖమ్మం, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పిప్పిరిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకా నుండగా, ఆ సభకు హాజరయ్యేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కూడా శ్రేణులతో కలిసి సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, 2023 మార్చి 16న ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచిందన్నారు. 108 రోజుల పాటు 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల మీదుగా 1362 కిలోమీటర్ల మేర మండుటెండలోనూ, అకాల వర్షాల మధ్యనూ భట్టి విక్రమార్క సాగించిన ఈ పాదయాత్ర ప్రజల్లో విశేష ఆదరణ పొందిందన్నారు. ఆరోగ్యం క్షీణించినా లెక్కచేయకుండా, అప్పటి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో భట్టి చూపిన దీక్ష, పోరాటస్ఫూర్తి ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే ఈ పాదయాత్ర 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నింపి, క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపిరి పోసిందన్నారు. ఒక సైనికుడు యుద్ధరంగంలోకి దిగిన ధైర్యంతో భట్టి విక్రమార్క ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్‌కు మళ్లీ ప్రజా మద్దతు తెచ్చిన నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ఈ సభ కూడా అదే పోరాట స్ఫూర్తిని మరోసారి గుర్తు చేసే వేదికగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కూరపాటి కిషోర్, యువజన కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్, మొక్క శేఖర్ గౌడ్, భానోత్ బాలాజీ నాయక్, కోసూరి శ్రీనివాస్, నూతి వెంకటేశ్వరరావు, మూడుముంతల గంగరాజు యాదవ్, బాబు జానీ, గజ్జి సూర్యనారాయణ, గుమ్మా రోశయ్య, వేల్పుల మురళి, శేఖర్, జెర్రిపోతుల అంజనీ కుమార్, బోయిన వేణు, రాజీవ్ గాంధీ, గోపాల రావు, పెరుగు ప్రసాద్, పోతురాజు సురేష్, ప్రసాద్, కేతేపల్లి నాగేశ్వరరావు, గుడివాడ వెంకటేశ్వర్లు, చింతల రామకృష్ణ, రాము, కోటేశ్వర రావు, కృష్ణారావు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6 నెలలుగా భయాందోళనలో రైతులు.. ఎట్టకేలకు చిక్కిన మొసలి



ఏపీ న్యూస్ , 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గత ఆరు నెలలుగా రైతులను భయాందోళనకు గురిచేసిన మొసలి ఎట్టకేలకు పట్టుబడింది. పి. గన్నవరం సమీపంలోని అయినవిల్లి మండలం అయినవిల్లి లంకలో ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానిక సమాచారం ప్రకారం, వరదల సమయంలో ఆరు నెలల క్రితం ఈ మొసలి ఈ ప్రాంతంలోకి చేరింది. అప్పటి నుంచి నీటి మడుగులు, చెరువుల వద్ద సంచరిస్తూ రైతులు, జాలర్లలో భయాన్ని కలిగించింది. పొలం పనులు చేయడానికి వెళ్లే రైతులు ఎప్పుడైనా ప్రమాదం సంభవిస్తుందనే ఆందోళనలోనే జీవించారు.

మొసలిని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ అవి ఫలించలేదు. దీంతో అధికారులు కొంతకాలం తరువాత ప్రయత్నాలను నిలిపివేశారు. అయితే స్థానిక ప్రజలు మాత్రం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం చేపల వేటకు వెళ్లిన జాలర్ల వలకు ఆ మొసలి చిక్కింది. వెంటనే వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు మొసలిని సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలించే ఏర్పాట్లు చేశారు. మొసలి పట్టుబడడంతో గత ఆరు నెలలుగా భయంతో జీవించిన రైతులు, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

## చంద్రబాబు అవినీతి కోట బద్దలవుతోంది : కాకాణి సంచలన వ్యాఖ్యలు



ఏపీ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాజధానిపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన 'మావిగన్' కాన్సెప్ట్ రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోందని, దీనిపై ప్రజల్లో ఇప్పటికే విస్తృత చర్చ మొదలైందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రతిపాదన విన్నప్పటి నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులో వణుకు మొదలైందని ఆయన ఎద్దేవా చేశారు. జగన్ ఆలోచనలతో తమ అవినీతి కోటలు ఎక్కడ బద్దలవుతాయో అన్న భయంతోనే, కూటమి ప్రభుత్వం మావిగన్‌పై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోందని కాకాణి మండిపడ్డారు.

జగన్‌ను ఎదుర్కోలేకనే..

జగన్‌ను ఎదుర్కోలేక వ్యక్తిగత దూషణలకు దిగాలని టీడీపీ ఎమ్మెల్యేలకు పైస్థాయి నుంచి ఆదేశాలు అందాయని ఆరోపించారు. మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టులు దక్కించుకోవడానికి, తమ ర్యాంకింగ్స్ పెంచుకోవడానికే ఎమ్మెల్యేలు పోటీ పడి మరి జగన్‌ను తిడుతున్నారని విమర్శించారు. కేవలం పదవుల కోసం దిగజారి రాజకీయాలు చేయడం భావ్యం కాదని కాకాణి హితవు పలికారు. రాబోయే రోజుల్లో మహిళా లోకమే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. జగన్‌కి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు.

## కదులుతున్న రైలులో కాన్పు.. ఆదుకున్న రైల్వే సిబ్బంది



ఏపీ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రైలులో (నెం. 13352) ప్రయాణిస్తున్న ఓ గర్భిణి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆదివారం విజయవాడ డివిజన్ పరిధిలో ఆమెకు పురిటినొప్పులు రావడంతో.. రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బంది తక్షణమే స్పందించి, సురక్షితంగా ప్రసవం జరిగేలా సహాయపడ్డారు. అనంతరం తల్లీబిడ్డలను ఆసుపత్రికి తరలించారు. రైల్వే సిబ్బంది సమయస్ఫూర్తిని, మానవత్వాన్ని ప్రశంసిస్తూ దక్షిణ మధ్య రైల్వే సోమవారం ట్విట్టర్ వేదికగా ఈ వివరాలను వెల్లడించింది. ఘటనకు సంబంధించిన ఫోటోలను షేర్ చేశారు.

## జూన్‌లోపు మారండి.. లేదంటే వేటే కుప్పం నేతలకు చంద్రబాబు మాస్ వార్నింగ్



ఏపీ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కుప్పం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నేతల తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇంకా కొనసాగుతున్న వర్గ రాజకీయాలపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. నేతలందరూ విభేదాలు పక్కన పెట్టి కలిసి పనిచేయాలని ఆదేశించారు. ప్రధానంగా సీనియర్ నేతలు తమ నిర్లక్ష్యాన్ని వీడాలని సూచించారు. అలాగే కింది స్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతానికి కృషి చేయాలని ఆయన హితవు పలికారు.

అన్ని గమనిస్తున్నాం

నేతల పని తీరును నిశితంగా గమనిస్తున్నానని, వైఖరి మార్చుకోని వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోనని చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. జూన్ నెలలోపు నేతల తీరులో స్పష్టమైన మార్పు రావాలని, లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ ప్రయోజనాలే పరమావధిగా వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు.

అస్సలు ఒప్పుకునేదేలేదు..

కుప్పం అంటే తన సొంత గడ్డ అని, అక్కడ క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని చంద్రబాబు హెచ్చరించారు. స్థానిక నేతలు గ్రూపులుగా విడిపోవడంతో క్షేత్రస్థాయిలో పార్టీకి నష్టం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా నేతలు తమ మధ్య ఉన్న బేధాభిప్రాయాలను పరిష్కరించుకుని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు.

## భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలి.. ప్రతి నీటిబొట్టు బంగారుకణం సీఎం చంద్రబాబు



ఏపీ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాయలసీమ ప్రాంతాన్ని పండ్ల తోటల హబ్‌గా మార్చడమే కాకుండా, సాగునీటి భద్రత ద్వారా ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం అనంతపురం జిల్లాలో నిర్వహించిన 'సాగునీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి పొదుపు, సాగునీటి ప్రాజెక్టులు, రాష్ట్ర అభివృద్ధిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

నీటి బొట్టు – బంగారు కణం

ప్రతి నీటి బొట్టు విలువను అందరూ గుర్తించాలని, భూమినే ఒక జలాశయంగా మార్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. గతంలో తాము ప్రవేశపెట్టిన ఇంకుడు గుంతలు, పంటకుంటలు, 'నీరు–మీరు', 'నీరు–ప్రగతి' వంటి పథకాలు భూగర్భ జలాల పెంపునకు ఎంతో దోహదపడ్డాయని గుర్తుచేశారు. రాయలసీమలో ఇప్పటికే 20 వేల చెరువులను నింపామని, అనంతపురంలో భూగర్భ జల మట్టాన్ని 11.25 మీటర్లకు తీసుకువచ్చామని ఆయన వెల్లడించారు.

మైక్రో ఇరిగేషన్‌లో దేశంలోనే నెంబర్ వన్

రాయలసీమ రైతాంగానికి మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను 90 శాతం రాయితీతో అందిస్తున్నామని సీఎం తెలిపారు. "మైక్రో ఇరిగేషన్‌లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. రాయలసీమలో 63 శాతం పంటలకు ఈ విధానాన్ని వర్తింపజేశాం. దీనివల్ల ఈ ప్రాంతం హార్టీకల్చర్ హబ్‌గా మారింది. రాబోయే ఆరేళ్లలో హార్టీకల్చర్ అభివృద్ధి కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తాం" అని ఆయన ప్రకటించారు.

పోలవరం విజన్ 2027

రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. గత 21 నెలల్లో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని పూర్తి చేశామని, 2027 పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, గంగ నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలన్నది తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని: అమరావతి

రాష్ట్రానికి ఒకే రాజధాని ఉంటుందని, అది అమరావతి మాత్రమేనని చంద్రబాబు పునరుద్ఘాటించారు. దేశంలోని 50 రాజకీయ పార్టీలలో 49 పార్టీలు అమరావతికి మద్దతు తెలిపాయని, కేవలం ఒక్క పార్టీ (వైఎస్సార్సీపీ) మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేస్తూ పిచ్చిమాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. అమరావతి, విశాఖ, తిరుపతి నగరాలను మెగా సిటీలుగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

పాలనలో పారదర్శకత – సుపరిపాలన

తాము ప్రజలకు సేవకులం మాత్రమే తప్ప పెత్తందార్లం కాదని సీఎం అన్నారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతను పెంచామని, గత ప్రభుత్వ హయాంలో అపవిత్రమైన వ్యవస్థను ప్రక్షాళన చేశామని తెలిపారు. ఆర్టీజీఎస్, 'మనమిత్ర' వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అవినీతి లేని సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 2047 నాటికి తెలుగుజాతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని ఆయన ఆకాంక్షించారు.

## కాలువలోకి దూసుకెళ్లిన కారు.. దంపతులు మృతి



ఏపీ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తూర్పు గోదావరి జిల్లా మండపేట మండలం తాపేశ్వరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాపేశ్వరం శివారు పేకేటిపాకలు వద్ద ఒక కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలు మృతి చెందారు. ప్రమాద సమయంలో భర్త బోగిల్లి వీరవెంకట సతీష్ (40) కారు డ్రైవ్ చేస్తుండగా.. భార్య బోగిల్లి కిరణ్మయి (36) ఆయన పక్కనే ఉంది. నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. కాకినాడలో బంధువుల పెళ్లికి వెళ్లి తిరిగి సొంతూరైన వెలగతోడు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. చెరువులో మునిగిన కారును క్రేన్ సహాయంతో బయటకు తీశారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించి.. బంధువులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## షార్ట్ ఫిలిం తీయబోయి ముగ్గురు యువకుల జలసమాధి!



ఏపీ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): షార్ట్ ఫిలిం తీయబోయి ముగ్గురు యువకుల జలసమాధి కావడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ షాకింగ్ ఘటన కడప జిల్లాలోని వల్లూరు మండలం పుష్పగిరి గ్రామ పరిధిలోని పెన్నా నది తీరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పరిచయమైన కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు చెందిన ఎనిమిది మంది యువకులు "ఫ్రంట్‌లైన్ ఫ్రెస్" అనే పేరుతో ఒక బృందంగా ఏర్పడి గత కొంతకాలంగా షార్ట్ ఫిలిమ్స్ చిత్రీకరిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం ఒక కొత్త ప్రాజెక్ట్ కోసం వీరంతా పుష్పగిరి వద్దకు చేరుకున్నారు.

నది తీరంలో షూటింగ్ చేస్తున్న సమయంలో ఊహించని విధంగా ప్రమాదం సంభవించింది. నీటిలో కొన్ని దృశ్యాలను చిత్రీకరించేందుకు ప్రయత్నించిన హరిబాబు (25), హర్షవర్ధన్ (22), కృష్ణ చైతన్య (20) అనే ముగ్గురు యువకులు ప్రమాదవశాత్తు లోతైన ప్రవాహంలోకి వెళ్లి మునిగిపోయారు. గమనించిన మిగతా ఐదుగురు స్నేహితులు వారిని కాపాడటానికి శతవిధాలా ప్రయత్నించినప్పటికీ, నీటి వేగం ఎక్కువగా ఉండటంతో వారిని రక్షించలేకపోయారు. కళ్లముందే స్నేహితులు నీటిలో మునిగిపోవడంతో మిగిలిన యువకులు భయభ్రాంతులకు గురై స్థానికులకు మరియు పోలీసులకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న వెంటనే వల్లూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానిక మత్స్యకారులు సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. గంటల తరబడి శ్రమించిన తర్వాత హరిబాబు, హర్షవర్ధన్ మృతదేహాలు లభించాయి. మరో యువకుడు కృష్ణ చైతన్య మృతదేహం కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసు అధికారి తెలిపారు. కాగా ఈ ప్రమాద మృతులంతా 20 నుంచి 25 ఏళ్ల లోపు వయసున్న వారే కావడంతో వారి గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. షార్ట్ ఫిల్మ్ తీసి ఉన్నత స్థాయికి ఎదగాలనుకునే వారి కలలు ఇలా జలసమాది కావడంపై సోషల్ మీడియా దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుంది.

## తిరుపతి జిల్లాలో భారీ వర్షం.. రోడ్డుపై అడ్డంగా పడిన భారీ వృక్షం



ఏపీ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో సోమవారం మధ్యాహ్నానికల్లా వాతావరణం మారిపోయింది. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆకాశం మేఘావృతమై, చూస్తుండగానే కుండపోత వర్షం కురిసింది. అకాల వర్షంతో అటు వాహనదారులు, ఇటు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

వర్షం ధాటికి స్తంభించిన జనజీవనం

ప్రధానంగా నాగలాపురం మండలంలో వర్షం ధాటికి జనజీవనం స్తంభించిపోయింది. ఈదురుగాలుల తీవ్రతకు మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పలుచోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. చెట్లు కూలి విద్యుత్ తీగలపై పడటంతో సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదృష్టవశాత్తూ చెట్లు కూలిన సమయంలో అక్కడెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

అప్రమత్తమైన యంత్రాంగం

ఇక జిల్లాలో కురుస్తున్న ఈ భారీ వర్షాల పట్ల యంత్రాంగం అప్రమత్తమైంది. చెట్లు విరిగిపడిన ప్రాంతాల్లో రాకపోకలను పునరుద్ధరించేందుకు సిబ్బంది రంగంలోకి దిగారు. ఉరుములు, మెరుపుల సమయంలో ప్రజలు చెట్ల కింద గానీ, విద్యుత్ స్తంభాల చెంత గానీ ఉండొద్దని అధికారులు సూచించారు. రానున్న కొన్ని గంటల పాటు వర్షం కొనసాగే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

## పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ద్వారంపూడి నాగిరెడ్డి





కుత్బుల్లాపూర్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జన్మదిన సందర్భంగా, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, తో కలిసి హరివర్ధన్ రెడ్డి, కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మంచి ఉన్నత స్థాయిలో అంచలంచెలుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాసరావు, సుభాష్ నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, తులసి శైలజ బాలాజీ గౌడ్, రవి, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## తొర్రూరులో కళ్యాణలక్ష్మి-షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూరు, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 135 మంది లబ్ధిదారులకు కలిపి రూ.1,35,15,666 విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడం కోసం ప్రభుత్వం కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే వివాహ ఖర్చు భారాన్ని తగ్గించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు తమ కుటుంబాలను సంతోషంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ నలంద పాఠశాలలో ఘనంగా నిర్వహించిన హ్యాపీ క్లబ్ 2.0

### ఆనంద భాష్పాలతో విద్యార్థుల తల్లిదండ్రులు




తొర్రూరు, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పట్టణంలో గల శ్రీ నలంద పాఠశాలలో సోమవారం హ్యాపీ క్లబ్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థులచే పాదపూజ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు, క్రమశిక్షణ పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకము అని, విద్యార్థులు తల్లిదండ్రుల పాదాలు కడగడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని,కనిపించిన దేవుడు ఎక్కడో ఉన్నాడు, చూడలేదు, కనిపించే తల్లిదండ్రులే భావించాలని విద్యార్థులకు సూచించారు. ఇటీవల కాలంలో యువత తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలని పండితులు, పెద్దలు సూచిస్తున్నారు. తల్లిదండ్రులను పూజించడం అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు వారి మాట వినడం, సేవ చేయడం, ప్రేమతో చూసుకోవడం చాలా ముఖ్యమైనవని పాఠశాల అకాడమిక్ డీన్ యాకన్న అన్నారు . సమాజంలో మంచి విలువలు పెరగాలంటే ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులని గౌరవించాలని, ఇది కుటుంబ బంధాలను బలపరచడమే కాకుండా సమాజానికి మంచి సందేశం ఇస్తుందని పాఠశాల సి .బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కోలన్ హన్మంత్ రెడ్డి







కుత్బుల్లాపూర్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మర్యాదపూర్వకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి, ని శాలువాతో ఘనంగా సత్కరించి, వారి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, అలాగే రాజకీయ జీవితంలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ పట్ల హరివర్ధన్ రెడ్డి,సేవలు చిరస్మరణీయమైనవని ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి, ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కమాండో కరాటే ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ లు ప్రదానం హెడ్ కోచ్ మాస్టర్ దుర్గాప్రసాద్







కుత్బుల్లాపూర్ , 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): నిజాంపేట్ పరిధిలోని ప్రగతి నగర్ లో కమండో కరాటే మార్ట్ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ క్రీడింగ్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో ప్రగతి నగర్,నిజాంపేట్, మూసాపేట్, హైటెక్ సిటీ,అన్ని ప్రాంతాల నుండి స్టూడెంట్స్ పాటిస్పెటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి మేమెంటో లు ఇచ్చి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కమెండో కరాటే మాస్టర్ అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ మొహమ్మద్ అబ్దుల్ బాకీ, జనరల్ సెక్రటరీ డాక్టర్ విజయ భవాని, వాయిస్ సెక్రటరీ వీ దుర్గాప్రసాద్, ట్రెజరర్ మహేష్,మాస్టర్ దుర్గాప్రసాద్, హెడ్ కోచ్ 16 సంవత్సరాల నుండి క్లాసుల నీ రన్ చేస్తున్నారు. 180 మంది విద్యార్థులు ఉన్నారు. బెల్ట్ టెస్ట్ లో 160 మంది పాల్గొన్నారు.దీనికి పిల్లందరూ కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు మాకు కూడా చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆలేటి శ్రీనివాస రావు





కుత్బుల్లాపూర్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,తొ ఆలేటి శ్రీనివాసరావు, మర్యాదపూర్వకంగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస రావు, వాసు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో ఘనంగా బిజెపి 46'వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు








కూకట్ పల్లి, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పలు డివిజన్ లలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలకు రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని బిజెపి జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం కోసం - ధర్మం కోసం,ప్రజల కోసం, చివరి వ్యక్తి సంక్షేమం కోసం ఏర్పాటు అయిన భారతీయ జనతా పార్టీ నేటి వరకు నిరంతరం ప్రజల కోసమే పని చేస్తోంది.అన్నారు 46 ఏళ్ల ప్రయాణంలో పార్టీ దేశవ్యాప్తంగా సేవ, సూత్రాలు, అభివృద్ధి, జాతీయత- ఈ నాలుగు మూల స్తంబాలపై నిలబడి ప్రజా ఆశీర్వాదంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగింది అని ప్రజల సమస్యలు, వారి ఆశలు, వారి భవిష్యత్తు-ఇవన్నీ మా పార్టీకి ప్రాధాన్యత. ఈ భావజాలాన్ని గ్రామం నుంచి నగరం వరకు తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త పాత్ర అమూల్యం."అలాగే ఆయన ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఇంకా బలంగా పని చేయాలని, బిజెపి సిద్ధాంతాలు సర్వసామాన్యులకు చేరేలా కృషి చేయాలని రాజేశ్వరరావు సూచించారు.

## పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







కూకట్‌పల్లి , 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): గాయత్రినగర్ డివిజన్ లో బిజెపి మేడ్చల్ జిల్లా సెక్రటరీ పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు డివిజన్ కి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై డివిజన్ పరిధిలోని పలు ప్రదేశాలలో పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మోడీ పాలనలో భారతదేశం ప్రపంచంలో అత్యంత బలమైన శక్తిగా ఎదిగిందని . బిజెపి అధికారంలోకి వచ్చాక పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిందన్నారు. బీజేపీతోనే దేశానికి రక్షణ సాధ్యమని తెలుపుతూ రానున్న కార్పొరేటర్ ఎన్నికలలో గాయత్రి నగర్ డివిజన్లో బిజెపి జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ వేడుకలలో అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్, జనరల్ సెక్రటరీ అంకిత్ సింగ్, కోశాధికారి సాయి. శివ యాదవ్. అభిషేక్. మహదేవ్. మునగాల పద్మారావు. మనీ .ఉప్పల దామోదర్. గంగాధర్. సాయిబాబా. కృష్ణ. రమేష్. రావుల శ్రీనివాస్ చారి. మరియు సీనియర్ సిటిజన్స్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



గీసుకొండ, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మృతుడు భూక్య రవి తన పల్సర్ బైక్ (టీఎస్12 ఈ 8265)పై హైదరాబాద్ నుండి తన స్వగ్రామానికి వచ్చాడు. అనంతరం 05.04.2026న రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరాడు. మార్గమధ్యలో గీసుగొండ మండలం హర్జా తండా గ్రామ పరిధిలోని ఓంకార్ స్తూపం సమీపంలోకి చేరుకోగానే, వరంగల్ నుండి నర్సంపేట వైపు వెళ్తున్న టాటా ఏసీ వాహనం (ఏపీ 20 టీబీ 4305)ను నడుపుతున్న డ్రైవర్ పొన్నం వంశీ అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపి మృతుడి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో భూక్య రవి రోడ్డుపై పడిపోయి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తమ్ముడు భూక్య కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టాటా ఏసీ డ్రైవర్‌పై గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గీసుకొండ సీఐ,డీ. విశ్వేశ్వర్ తెలిపారు.

## డిసిసి ఉపాధ్యక్షులుగా బైరు అశోక్ గౌడ్



ఇనుగుర్తి, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో ఇనుగుర్తి మండలానికి చెందిన నాయకులను కీలకమైన పదవులలో నియమిస్తూ డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ జిల్లా కమిటీలో మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బైరు అశోక్ గౌడ్ డిసిసి ఉపాధ్యక్షులుగా, చిన్న ముప్పారంకు చెందిన కాలేరు శివాజీ జిల్లా కార్యదర్శిగా, చిన్నల కట్టయ్య ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులయ్యారు. ఎన్నిక పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎర్ర శ్రీకాంత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు



ఖమ్మం, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): బోస్ సెంటర్ లో అమరజీవి ఎర్ర శ్రీకాంత్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన, పేళ్ళూరి విజయ్ కుమార్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి వెంకటాచారి, ఉపాధ్యక్షులు మల్లెల లక్ష్మీపతి, సభ్యులు పిట్టల రామకృష్ణ, దేవి శెట్టి నాగేశ్వరావు, ఎమ్మార్పీఎస్ నగర్ అధ్యక్షులు బాకీ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎర్ర శ్రీకాంత్ గొప్ప కమ్యూనిస్టు వాది అని, పేద ప్రజలకోసం ఎంతగానో కష్టపడి పనిచేసేవాడని అందువల్ల అతనిని పేద ప్రజలు ఎక్కువగా అభిమానించేవారు అని, అన్నారు అదేవిధంగా త్రీ టౌన్ ఏరియాలో మిర్చి కార్మికులకు ఇక్కడ మిర్చి మార్కెట్ ఉండడానికి సి.పి.ఎం పార్టీ తరఫున ఎంతగానో కృషి చేశారని, ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

ఆరోగ్య క్రాంతి

మంగళవారం 07 ఏప్రిల్ 2026

epaper.krtvnews.com

# ఒత్తిడి అధికంగా ఉంటే ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకున్నా వృథాయే.. ఏం చేయాలంటే..?

స్పోర్ట్స్ న్యూస్ , 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కాంబుచా తాగుతున్నారా, ప్రోబయోటిక్స్ తీసుకుంటున్నారా, గట్ (జీర్ణవ్యవస్థ)కు మంచిదని చెప్పే పర్ఫెక్ట్ డైట్ పాటిస్తున్నారా.. అయినా పొట్ట ఉబ్బరం తగ్గడంలేదా? అయితే దీనికి కారణం ఒత్తిడి కావచ్చని వైద్యులు చెబుతున్నారు. సలాడ్లు తిన్నా, కాంబుచా తాగినా, ప్రోబయోటిక్స్ తీసుకున్నా, ఒత్తిడిలో ఉంటే కడుపు ఉబ్బరం సమస్య తలెత్తే అవకాశం ఉంది. కాంబుచా అనేది గ్యాస్ కలిగిన ప్రోబయోటిక్ పానీయం. ఇది గట్‌లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడుతుంది. అయితే ఒత్తిడి సమయంలో శరీరం సర్వైవల్ మోడ్ లోకి వెళ్లిపోతుంది. దీని ప్రభావంగా జీర్ణక్రియ మందగిస్తుంది.



ఒత్తిడిలో ఉన్నప్పుడు జరిగేది ఇదే..

మనిషి స్ట్రెస్‌లో ఉన్నప్పుడు రక్తప్రసరణ పొట్ట నుంచి ఇతర అవయవాల వైపు మళ్లుతుంది. జీర్ణక్రియ ఎంజైమ్స్ పనితీరు తగ్గిపోతుంది, పొట్టలో ఆమ్లం స్థాయి పడిపోతుంది. ఫలితంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నా అది పొట్టలో సరిగ్గా జీర్ణం కాకుండా ఉండిపోతుంది. దీంతో బ్లోటింగ్ (కడుపు ఉబ్బరం), అసిడిటీ, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. ఇలా నిరంతరం బ్లోటింగ్, అసిడిటీ, గ్యాస్ సమస్యలు కొనసాగితే దీర్ఘకాలిక ఒత్తిడి వల్ల ఇరిటబుల్ బావెల్ సింద్రోమ్ (ఐబీఎస్), గ్యాస్ట్రో ఈసోఫేజియల్ రిఫ్లక్స్ వ్యాధి వంటి జీర్ణ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా గట్ ఆరోగ్యం కేవలం ఆహారంపై మాత్రమే ఆధారపడదని నాడీ వ్యవస్థపై కూడా ఆధారపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. జీర్ణక్రియ మెరుగుపడేందుకు నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచడం కూడా కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

రెస్ట్ అండ్ డైజెస్ట్ మోడ్‌ను యాక్టివేట్ చేయండిలా..

భోజనం ప్రారంభించే ముందు ప్రశాంతంగా ఉండటం ఎంతో ముఖ్యం. భోజనం చేసే ముందు 3 నుంచి 5 సార్లు నెమ్మదిగా లోతైన శ్వాసలు తీసుకోవడం ద్వారా రెస్ట్ అండ్ డైజెస్ట్ మోడ్ యాక్టివ్ అవుతుంది. దీని వల్ల పొట్టలో ఆమ్లం, ఎంజైమ్స్ విడుదల మెరుగుపడుతుంది. మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం కూడా ఉపయోగకరం. ఇవి నర్వస్ సిస్టమ్‌ను రిలాక్స్ చేయడంలో సహాయపడతాయి. గుమ్మడి గింజలు, బాదం, పాలకూర, అరటిపండ్లు, డార్క్ చాక్లెట్ వంటి పదార్థాలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల తగినంత మెగ్నీషియం అంది నాడీ వ్యవస్థ ప్రశాంతంగా ఉంటుంది. అలాగే అల్లం, కామొమైల్, సోంపు, పుదీనా వంటి హెర్బల్ టీలు తాగడం ద్వారా గట్ మాత్రమే కాదు, నర్వస్ సిస్టమ్ కూడా ప్రశాంతంగా ఉంటుంది.

నెమ్మదిగా తినాలి..

ఇక భోజనం వేగంగా చేయడం వల్ల జీర్ణక్రియ దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒత్తిడిలో త్వరగా తినడం బ్లోటింగ్‌ను మరింత పెంచుతుంది. అందుకే నెమ్మదిగా నములుతూ తినడం అలవాటు చేసుకోవాలి. రక్తంలో షుగర్ స్థాయిలను స్థిరంగా ఉంచడం కూడా స్ట్రెస్ తగ్గించడంలో కీలకం. ప్రతి భోజనంలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. ఇక రోజుకు కనీసం ఐదు నిమిషాల పాటు లోతైన శ్వాసాభ్యాసం, చిన్న వాకింగ్ లేదా సూర్యకాంతి పొందడం కూడా గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. గట్ హెల్త్ అనేది కేవలం ప్లేట్‌లో ఏముంది అనేదానిపై మాత్రమే ఆధారపడదు. నర్వస్ సిస్టమ్ స్థితి కూడా అంతే ముఖ్యమైనది. జీర్ణక్రియ ఎప్పుడూ ప్రశాంత పరిస్థితుల్లోనే బాగా పనిచేస్తుంది, తొందరపాటు, ఒత్తిడిలో కాదని నిపుణులు తెలియజేస్తున్నారు.

# వేసవిలో తాగేందుకు ఈ రెండు జ్యూస్‌లలో ఏది బెటర్ దేని వల్ల ఎక్కువ లాభం ఉంటుంది..?

స్పోర్ట్స్ న్యూస్ , 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఈ ఏడాది మన దేశంలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుకుంటున్న నేపథ్యంలో వేడి, డీహైడ్రేషన్ సమస్యలు సాధారణంగా మారిపోయాయి. ఇది కేవలం సీజనల్ ఇబ్బంది మాత్రమే కాకుండా రోజువారి ఆరోగ్య పోరాటంగా మారింది. చాలామంది చల్లని కూల్‌డ్రింక్స్ లేదా షుగర్ ఎక్కువగా ఉన్న స్పోర్ట్స్ డ్రింక్స్ వైపు మొగ్గుచూపుతుంటారు. అయితే ఈ తీవ్ర వేడిని ఎదుర్కొనే అసలు రహస్యం సంప్రదాయ వంటింటి పదార్థాల్లోనే దాగి ఉంది. ఈ సందర్భంలో లౌకి (సొరకాయ), అలొవెరా ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇవి రెండూ ఆయుర్వేదం, ఆధునిక పోషకాహార శాస్త్రంలో శీతల గుణాల కోసం ప్రసిద్ధి చెందాయి. అయితే వ్యక్తిగత లక్ష్యం బరువు తగ్గడమా, ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేయడమా, లేక వేడి వల్ల దెబ్బతిన్న పొట్టను నయం చేసుకోవడమా, చర్మ కాంతి పెంచుకోవడమా అన్న అంశం ఆధారంగా ఎంపిక మారుతుందని నిపుణులు చెబుతున్నారు.





సొరకాయ జ్యూస్ అయితే..

ఫంక్షనల్ ఫుడ్స్ ప్రపంచంలో సొరకాయ జ్యూస్ ప్రయోజనాలు దాని సాధారణ ప్రతిష్ట కారణంగా చాలా వరకు నిర్లక్ష్యానికి గురవుతాయి. అయితే భారతీయ వైద్య పరిశోధనా మండలి స్థానిక కూరగాయల ప్రాముఖ్యతను ఎప్పటినుంచో ప్రస్తావిస్తోంది. సొరకాయ జ్యూస్ ఆరోగ్య ప్రయోజనాలను అందరూ తెలుసుకోవాల్సిందే. ఇది దాదాపు 92 శాతం నీటితో నిండి ఉంటుంది. అందువల్ల ఇది శరీర కణాలకు అద్భుతమైన హైడ్రేషన్ అందిస్తుంది. సొరకాయ రసం తాగడం అంటే కేవలం నీరు తాగడం కాదు. మొక్క ద్వారా సహజంగా ఫిల్టర్ చేయబడిన నీటిని తీసుకోవడం, ఇది శరీరంలో త్వరగా గ్రహించబడుతుంది. వేడి కాలంలో హీట్ స్ట్రోక్ సాధారణంగా లవణాల అసమతుల్యత వల్ల వస్తుంది. సొరకాయలో సహజంగా సోడియం, పొటాషియం వంటి ముఖ్య ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. ఇవి చెమట ద్వారా కోల్పోయే లవణాలను భర్తీ చేసి తల తిరగడం, అలసట వంటి సమస్యలను తగ్గిస్తాయి. అధిక వేడి కారణంగా ఆసిడిటీ, హార్ట్‌బర్న్, చిరాకు వంటి సమస్యలు వస్తాయి. సొరకాయ జ్యూస్ శరీరంలో ఉష్ణోగ్రతను తగ్గించి పొట్ట ఆమ్లతను సమతుల్యం చేస్తూ సహజ శీతలకారిగా పనిచేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

అలొవెరా జ్యూస్‌లో..

అయితే ఒక ముఖ్యమైన జాగ్రత్త తప్పనిసరి. సొరకాయ చేదుగా ఉంటే దాని రసం తాగకూడదు. చేదు రుచి క్యూకర్బిటాసిన్ అనే విషపూరిత రసాయనం అధికంగా ఉందని సూచిస్తుంది. ఇది ఫుడ్ పాయిజనింగ్, పొట్టలో పుండ్లు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి రసం తీయడానికి ముందు చిన్న ముక్కను రుచి చూసి నిర్ధారించుకోవాలి. సొరకాయ ఎక్కువ పరిమాణంలో హైడ్రేషన్ అందిస్తే, అలొవెరా పోషకాల నిల్వగా ఉంటుంది. అలొవెరా జ్యూస్‌లో 75కు పైగా సక్రియ పదార్థాలు ఉండటం విశేషం. అలొవెరాలో మ్యూకోపాలిశాకరైడ్స్ ఉండటం వల్ల శరీర కణాల్లో తేమను నిల్వ చేస్తాయి. ఇది కేవలం హైడ్రేషన్ ఇవ్వడమే కాకుండా చర్మాన్ని లోపలి నుంచి మృదువుగా, ఎలాస్టిక్‌గా మార్చుతుంది. సూర్య కిరణాల వల్ల చర్మానికి కలిగే నష్టాన్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. వేసవి వేడి కారణంగా జీర్ణ సమస్యలు, ఆసిడిటీ పెరిగితే అలొవెరా మంచి పరిష్కారం. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ ఎంజైమ్స్ అన్నవాహిక, జీర్ణాశయ పొరను రక్షిస్తూ శాంతింపజేస్తాయి.

దేన్ని తీసుకోవాలి..?

సాధారణ నీటితో పోలిస్తే అలొవెరాలో విటమిన్ సి, ఏతో పాటు అవసరమైన అమినో ఆమ్లాలు కూడా ఉంటాయి. భారతీయ అధ్యయనాలు అలొవెరా శరీరంలో యాంటీఆక్సిడెంట్లను పెంచి, సూర్యకాంతి వల్ల కలిగే ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుందని సూచిస్తున్నాయి. సొరకాయ జ్యూస్, అలొవెరా జ్యూస్ రెండింటిలో ఏది మంచిదన్నది వ్యక్తిగత అవసరంపై ఆధారపడి ఉంటుంది. ఎక్కువ హైడ్రేషన్, బరువు తగ్గడం కోసం సొరకాయ ఉత్తమం. జీర్ణాశయ ఆరోగ్యం, చర్మ సంరక్షణ కోసం అలొవెరా మరింత అనుకూలం. ఎవరి అవసరాన్ని బట్టి వారు ఎంపిక చేసుకోవాలి. హీట్ ఎగ్జాషన్ నివారించేందుకు తక్కువ ఖర్చుతో అధిక హైడ్రేషన్ కావాలంటే సొరకాయ జ్యూస్ తీసుకోవాలి. బరువు తగ్గాలనుకునేవారికి ఇది తక్కువ క్యాలరీల పానీయం. రక్తపోటు లేదా నీరు నిల్వ సమస్యలు ఉన్నవారికి కూడా ఇది ఉపయోగపడుతుంది. వేసవి వల్ల చర్మంపై ర్యాషెస్, మొటిమలు ఉంటే లేదా దీర్ఘకాలిక ఆసిడిటీ, జిఈఆర్డి సమస్యలు ఉంటే అలొవెరా జ్యూస్ మంచిది. అదనంగా శరీరానికి పోషకాలు అందించడంలో కూడా ఇది సహాయపడుతుంది. ఈ రెండు జ్యూస్‌లను కలిపి కూడా తాగవచ్చు. 100 మిల్లీ లీటర్ల సొరకాయ జ్యూస్‌కు 20 మిల్లీ లీటర్ల అలొవెరా జెల్ కలిపి వేసవి టానిక్‌గా తీసుకోవచ్చు. రుచిని మెరుగుపరచడానికి కొద్దిగా ఉప్పు, నిమ్మరసం కలపవచ్చు. అయితే ఈ పానీయాలను అధికంగా తీసుకునే ముందు వైద్యుడు లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించడం మంచిది.

వీరు తీసుకోకూడదు..

సొరకాయ చేదుగా ఉంటే అది విషపూరితం కావచ్చు. తాగిన తర్వాత వికారం లేదా కడుపునొప్పి ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. అలొవెరాలో ఉండే ఆంత్రాక్వినోన్స్ ను ఎక్కువగా తీసుకుంటే విరేచనాలు రావచ్చు. దీని వల్ల ఎలక్ట్రోలైట్ల లోపం కూడా ఏర్పడే ప్రమాదం ఉంది. గర్భిణీలు లేదా కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఈ జ్యూస్‌లను పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఈ రెండు పానీయాలు వేసవి వేడిని ఎదుర్కొనేందుకు సహాయపడతాయి. సొరకాయ శరీరాన్ని చల్లబరుస్తూ హైడ్రేషన్ అందిస్తే, అలొవెరా జీర్ణ వ్యవస్థ, చర్మాన్ని రక్షిస్తుంది. ఈ వేసవిలో ఏ పానీయం తాగుతున్నామన్నది మాత్రమే కాదు, ఎందుకు తాగుతున్నామన్నది కూడా ముఖ్యమేనని వైద్యులు సూచిస్తున్నారు.

KR TV క్రాంతి
మంగళవారం 07 ఏప్రిల్ 2026
క్రీడలు
epaper.krtvnews.com

# సంజు శాంసన్‌కు ఏమైంది..?

## వరల్డ్ కప్‌లో అలా.. ఐపీఎల్‌లో ఇలా ఏంటి..?




స్పోర్ట్స్ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): టీ20 ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో భారత జట్టుకు విజయాలు అందించిన సంజు శాంసన్, ఐపీఎల్ 2026లో మాత్రం పూర్తిగా భిన్నమైన ఫామ్‌లో కనిపిస్తున్నాడు. వరుసగా మూడు ఇన్నింగ్స్‌లలో 6, 7, 9 పరుగులతో నిరాశపరిచిన శాంసన్‌పై ఇప్పుడు ప్రశ్నలు మొదలయ్యాయి. ఇదే సమయంలో అతనిపై భారీగా పెట్టుబడి పెట్టిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రపంచకప్‌లో ఒత్తిడి పరిస్థితుల్లో కూడా స్థిరంగా ఆడిన శాంసన్, 'బిగ్ మ్యాచ్ ప్లేయర్'గా పేరు తెచ్చుకున్నాడు. కానీ, ఐపీఎల్‌లో మాత్రం అతని బ్యాటింగ్‌లో లయ, టైమింగ్, ఆత్మవిశ్వాసం కనిపించడం లేదు. ప్రతి మ్యాచ్‌లోనూ తనదైన ముద్ర వేయాలనే ఆత్రుతలో అతను తప్పిదాలు చేస్తున్నట్టు కనిపిస్తోంది.

రూ.36 కోట్ల పెట్టుబడి.. ఫలితం ఎక్కడ?

సీఎస్కే జట్టు శాంసన్‌ను రూ.18 కోట్లకు తీసుకోవడంతో పాటు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ను కూడా రూ.18 కోట్లకే కొనసాగించింది. పవర్‌ప్లే నుంచి డెత్ ఓవర్ల వరకు మ్యాచ్‌ను నియంత్రించే ఇద్దరు కీలక బ్యాట్స్‌మెన్‌లుగా వీరిపై భారీ ఆశలు పెట్టుకుంది. అయితే, ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లలోనూ జట్టు ఓటమి పాలవ్వడంతో ఈ వ్యూహం ప్రశ్నార్థకంగా మారింది. జట్టులో స్థిరత్వం లేకపోవడం, ఓపెనింగ్ కూర్పులో మార్పులు, మిడిల్ ఆర్డర్‌లో అనిశ్చితి.. అన్ని కలిసి సీఎస్కేను ఇబ్బందుల్లోకి నెట్టాయి. ముఖ్యంగా యువ ఆటగాళ్లపై భారీగా పెట్టుబడులు పెట్టడం కూడా ఇప్పుడు విమర్శలకు కారణమవుతోంది.

శాంసన్ ఔట్‌లలో కనిపిస్తున్న లోపాలు

ఈ సీజన్‌లో శాంసన్ అవుట్ అయిన తీరు పరిశీలిస్తే, కేవలం ఫామ్ లోపమే కాకుండా షాట్ సెలెక్షన్, క్రమశిక్షణలో కూడా సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆఫ్ స్టంప్ బయట బంతులను అనవసరంగా ఆడటం.. బంతి అంచనా వేయలేకపోవడం.. ఫుట్‌వర్క్ లోపం వల్ల తప్పిద షాట్లు.. ఈ కారణాల వల్లే అతను తక్కువ స్కోర్లకే పరిమితమవుతున్నాడని అంటున్నారు..

ఐపీఎల్ ఒత్తిడి.. భిన్నమైన సవాళ్లు

అంతర్జాతీయ క్రికెట్‌తో పోలిస్తే ఐపీఎల్‌లో ప్రతి మ్యాచ్ ఒక పరీక్షలా ఉంటుంది. కొత్త జట్టు, విభిన్న పాత్రలు, భారీ అంచనాలు.. ఇవి అన్నీ కలిపి ఆటగాళ్లపై అదనపు ఒత్తిడిని పెంచుతాయి. అదే ఇప్పుడు శాంసన్‌పై కూడా ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది.

సీఎస్కేలో గుర్తింపు సంక్షోభం?

ఎప్పుడూ 'సిస్టమ్ టీమ్'గా పేరుగాంచిన సీఎస్కే ఈసారి మాత్రం తన ఐడెంటిటీని కోల్పోయినట్లు కనిపిస్తోంది. స్థిరమైన ఓపెనింగ్ జోడీ లేకపోవడం.. మిడిల్ ఆర్డర్‌లో స్పష్టత లేకపోవడం.. ఫామ్‌లో లేని కీలక ఆటగాళ్లు.. ఇవి అన్నీ కలిసి జట్టును సంక్షోభంలోకి నెడుతున్నాయి.

ముందు మార్గం ఏమిటి?

శాంసన్ తిరిగి ఫామ్‌లోకి రావాలంటే తొందరపాటు తగ్గించి తన సహజ ఆటతీరుకు తిరిగి రావాల్సిన అవసరం ఉంది. ప్రతి బంతిని పెద్ద షాట్‌గా మార్చాలనే ఆలోచనను తగ్గించుకోవాలి. ఐపీఎల్ ఒక దీర్ఘ టోర్నమెంట్. కేవలం మూడు మ్యాచ్‌ల ఆధారంగా తీర్పు చెప్పడం కష్టం. సంజు శాంసన్ లాంటి ఆటగాళ్లు ఒక్క ఇన్నింగ్స్‌తోనే మ్యాచ్ గమనాన్ని మార్చగలరు. అలాగే, సీఎస్కే లాంటి జట్టు ఒక సిరీస్‌తోనే సీజన్‌ను తిరగరాయగలదు. ప్రస్తుతం ప్రశ్నలు ఎక్కువగా ఉన్నప్పటికీ, సమాధానాలు మాత్రం రాబోయే మ్యాచ్‌ల్లోనే తెలుస్తాయి. ఒక మంచి ఇన్నింగ్స్‌తో శాంసన్ మళ్లీ హీరోగా నిలిచే అవకాశమూ లేకపోలేదు.

# ప్రజ్ఞానందకు ఐదో డ్రా



స్పోర్ట్స్ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పాఫోస్ (సైప్రస్) : ప్రతిష్ఠాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద డ్రాల పరంపర ఏడో రౌండ్‌లోనూ కొనసాగింది. ఓపెన్ క్యాటగిరీలో హికారు నకమురా (యూఎస్ఏ)తో కీలకమైన ఏడో రౌండ్ ఆడిన అతడు.. ఈ గేమ్‌నూ డ్రాగా ముగించాడు.

ఈ టోర్నీలో అతడికి ఇది వరుసగా నాలుగో డ్రా కావడం విశేషం. 12 రౌండ్లున్న ఈ టోర్నీలో 7 రౌండ్లు ముగిసేసరికి ప్రజ్ఞానంద్.. 3.5 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. మహిళల విభాగంలో వైశాలి.. టాన్ జోంగ్యి (చైనా)పై గెలిచి వరుసగా రెండో విజయాన్ని నమోదుచేసింది.

# ఐపీఎల్ చరిత్రలో తొలి ఫాస్ట్ బౌలర్‌గా..

## భువనేశ్వర్ కుమార్ అరుదైన రికార్డు



స్పోర్ట్స్ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్‌లో 200 వికెట్లు పూర్తి చేసి, ఈ ఘనత సాధించిన ప్రపంచంలోనే మొట్టమొదటి ఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు. భువికి ముందు, ఐపీఎల్ చరిత్రలో ఏ ఫాస్ట్ బౌలర్ కూడా 200 వికెట్లు తీయలేదు. అంతేకాకుండా, భువి రెండొంతుల వికెట్లు సాధించిన రెండవ బౌలర్ కూడా. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుతమైన బ్యాటింగ్ తో అదరగొట్టింది. టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు 250 పరుగులు చేసింది. ఐపీఎల్ 2026లో ఇదే తొలి 250 పరుగుల స్కోరు.ఆర్సీబీ తరపున టిమ్ డేవిడ్, రజత్ పాటిదార్, దేవదత్ పడిక్కల్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి తమ జట్టును భారీ స్కోరుకు చేర్చారు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్ను బౌలింగ్‌కు వచ్చిన వెంటనే, కుమార్ తన మొదటి ఓవర్‌లోనే చరిత్ర సృష్టించాడు.

భువనేశ్వర్ కుమార్ ఐపీఎల్‌లో 200 వికెట్లు పూర్తి

భువి తన ఐపీఎల్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన డబుల్ సెంచరీని పూర్తి చేశాడు. ఐపీఎల్‌లో 200 వికెట్లు సాధించాడు. భువనేశ్వర్ తన మొదటి ఓవర్‌లోనే ఆయుష్ మాత్రేను ఒక పరుగుకే ఔట్ చేశాడు. దీంతో భువి 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అతనికి ముందు ప్రపంచంలో మరే బౌలర్ కూడా ఈ ఘనతను సాధించలేదు. ఈ మ్యాచ్‌కు ముందు భువి పేరిట 199 వికెట్లు ఉన్నాయి.

ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్లు తీసిన రెండవ బౌలర్‌గా ఈ కుడిచేతి ఫాస్ట్ బౌలర్ నిలిచాడు. అతని కంటే ముందు స్టార్ స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్ ఈ ఘనత సాధించాడు. 200 వికెట్లు సాధించిన తొలి ఐపీఎల్ బౌలర్ చాహల్. చాహల్ పేరిట 224 వికెట్లు ఉన్నాయి. ఇప్పుడు భువి 200 వికెట్లతో ఆ క్లబ్‌లో చేరాడు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు దూకుడుగా బ్యాటింగ్ చేసి 3 వికెట్ల నష్టానికి 250 పరుగులు చేసింది. ఐపీఎల్ 2026లో ఇదే తొలి 250 పరుగుల స్కోరు. టిమ్ డేవిడ్ 25 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్సర్లతో అజేయంగా 70 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పడిక్కల్ కూడా 50 పరుగులు చేయగా, కెప్టెన్ రజత్ పాటిదార్ అజేయంగా 48 పరుగులు చేశాడు.

ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్

యుజ్వేంద్ర చాహల్ - 224 వికెట్లు
భువనేశ్వర్ కుమార్ - 200* వికెట్లు
సునీల్ నరైన్ -193 వికెట్లు
పీయూష్ చావ్లా -192 వికెట్లు
రవిచంద్రన్ అశ్విన్ - 187 వికెట్లు

# ప్రపంచ ర్యాంకింగ్స్‌లో గౌతమ్‌కు 2 స్థానం



స్పోర్ట్స్ న్యూస్, 06 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రపంచ పారా తైక్వాండో ర్యాంకింగ్స్‌లో వరంగల్‌కు చెందిన క్రీడాకారుడు ఎల్లావుల గౌతమ్‌యాదవ్ సీనియర్ మెన్ పీ51 విభాగంలో 2వ స్థానం దకించుకున్నారు. ఇప్పటికే ప్రపంచ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన ఆయన తాజా ర్యాంకింగ్స్‌తో దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి కీర్తి తీసుకొచ్చారు.

వరంగల్ నుంచి ప్రపంచస్థాయి వరకు ఎదిగిన ఆయన ప్రయాణం అనేక పారా క్రీడాకారులకు ప్రేరణగా నిలుస్తుందని, ఈ విజయంతో రాష్ట్రంలో పారా క్రీడలపై మరింత అవగాహన పెరిగే అవకాశం ఉందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా క్రీడాధికారులు, అభిమానులు గౌతమ్ యాదవ్‌ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పారా ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించి వరంగల్ ఖ్యాతిని చాటుతానని ఈ సందర్భంగా గౌతమ్‌యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

క్రాంతి
మంగళవారం 07 ఏప్రిల్ 2026
సినిమా న్యూస్
epaper.krtvnews.com

# ప్రేమ లేకపోతే అంతా శూన్యం


స్టార్ హీరోయిన్ త్రిష గత కొంతకాలంగా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. తన వ్యక్తిగత జీవితంపై, ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలపై వస్తున్న వరుస పుకార్లతో వార్తల్లో నిలుస్తున్న ఈ చెన్నై అందం, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన కొన్ని పోస్ట్‌లు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. "ప్రేమ అనేది సర్వస్వం కాదు, కానీ అది లేకుండా అంతా శూన్యం" అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ పోస్ట్ చూసిన వారంతా ఆమె ఎవరితోనో ప్రేమలో ఉందని అందుకే ఇలాంటి పోస్ట్ పెట్టిందని అంటున్నారు. దీనితో పాటు ఆమె పంచుకున్న రెండు వీడియో కోట్స్ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తాను ఇప్పుడు జీవితంలో ఒక కొత్త దశలోకి ప్రవేశించానని, అనవసరమైన వాదనలకు దూరంగా ఉండటమే తన ప్రస్తుత సూత్రమని ఆమె పేర్కొన్నారు. "జీవితంలో నేను ఇప్పుడు ఎవరితోనూ వాదించని స్థితిలో ఉన్నాను. ఒకవేళ మీరు ఏనుగు ఎగురుతుందని చెబితే.. అవును మీరు చెప్పింది నిజమే అని చిరునవ్వుతో ఒప్పేసుకుంటాను.

ఎందుకంటే మిమ్మల్ని ఒప్పించేంత ఓపిక, ఆసక్తి నాకు లేవు. సరైనదిగా నిరూపించుకోవడం కంటే మనశ్శాంతి చాలా విలువైనదని నేను నేర్చుకున్నాను. వివరణలు ఇవ్వడం కంటే మౌనంగా ఉండటమే మేలు. ప్రతి ఒక్కరూ మన శక్తిని పొందేందుకు అర్హులు కారు" అని త్రిష ఎంతో లోతైన అర్థం వచ్చేలా చెప్పుకొచ్చారు. ఎదుగుదల అంటే గట్టిగా అరవడం కాదని, కొన్నిసార్లు నిశ్శబ్దంగా ఉండటమే అని త్రిష అభిప్రాయపడ్డారు. "మనం ఇతరుల అభిప్రాయాలను లేదా వారి ప్రవర్తనను నియంత్రించలేము. మనం చేయగలిగిందల్లా మన జీవితాన్ని నిజాయితీగా గడపడమే. ఈరోజు నా వంతుగా నేను ఉత్తమంగా జీవించాను అని తృప్తిగా నిద్రపోగలిగితే చాలు. మన జుట్టు, ముఖం, గొంతు లేదా మనం చెప్పే విషయాలు నచ్చని వారు ఎప్పుడూ ఉంటారు.. మనం అందరినీ మెప్పించలేము" అంటూ తనపై విమర్శలు చేసేవారికి గట్టి కౌంటర్ ఇచ్చారు.



# వెంకీ - అనిల్ రావిపూడి సినిమాలో కృతి శెట్టి ఫిక్స్!

వెంకటేష్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న మూడవ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' చిత్రాలతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన ఈ ద్వయం, ఇప్పుడు మరో విభిన్నమైన సబ్జెక్ట్‌తో రాబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో నందమూరి కల్యాణ్ రామ్ ఒక పవర్‌ఫుల్ సర్ప్రైజింగ్ రోల్ పోషిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అయితే తాజాగా అనిల్ రావిపూడి బిగ్ అప్ డేట్ ఇచ్చాడు.




'లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ (లైక్)' మూవీ ప్రి రిలీజ్ ఈవెంట్లో.. తన మూవీలో యంగ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటించబోతున్నట్లుగా 'కృతి... సీ యూ సూన్ ఆన్ సెట్స్' అని చెప్పకనే చెప్పేశాడు అనిల్ రావిపూడి. ఈ క్రేజీ పెయిర్ ఈ సినిమాలో జతకట్టడం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్టైన్మెంట్ తో పాటు, ఈ సినిమాలో ఎమోషన్ యాక్షన్ డోస్ కూడా గట్టిగానే ఉండబోతున్నట్లు తెలుస్తోంది. వెంకటేష్ వంటి సీనియర్ స్టార్‌తో కల్యాణ్ రామ్ స్క్రీన్ షేర్ చేసుకోవడం నందమూరి అభిమానులకు ఒక పెద్ద పండగ లాంటి వార్త అనే చెప్పాలి. ఇక కృతి శెట్టికి కూడా ఈ భారీ ప్రాజెక్ట్ కెరీర్‌లో ఒక మంచి బ్రేక్ ఇచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్ పైకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది.



# 'స్పిరిట్'లో ప్రభాస్ ఊచకోత ఖాయం

ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని హీరో ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'స్పిరిట్' సినిమా షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రానికి తాను రెండు పాటలు రాసినట్లు, మరో పాటకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సినిమా ఆల్బమ్ గురించి మాట్లాడుతూ, ప్రేక్షకులు ఒక మంచి క్లాసిక్ టచ్ ఉన్న పాటలను వినబోతున్నారని అన్నారు. దీంతో ప్రభాస్ వంటి మాస్ హీరో సినిమాలో క్లాసిక్ ఆల్బమ్ ఎలా ఉంటుందనే ప్రశ్న ఎదురవగా, సినిమా మొత్తం క్లాసిక్ శైలిలో ఉండదని, అయితే పాటలు మాత్రం ప్రత్యేకమైన క్లాస్ టచ్‌తో కుదిరాయని అనంత శ్రీరామ్ స్పష్టం చేశారు.




అదే సమయంలో 'స్పిరిట్' సినిమాలో ప్రేక్షకులకు కావలసినంత యాక్షన్, ఊచకోత సన్నివేశాలు కూడా ఉంటాయని తెలిపారు. అనంత శ్రీరామ్ చేసిన వ్యాఖ్యల ప్రకారం, ఈ చిత్రంలోని పాటలు క్లాస్ టచ్‌లో ఉండగా, ప్రభాస్ పాత్ర మాత్రం పూర్తి స్థాయిలో మాస్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 'స్పిరిట్' చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో త్రిప్తి దిమ్రీ హీరోయిన్‌గా నటిస్తుండగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# సత్తిబాబు పరలోక యాత్ర



'కపుల్ ఫ్రెండ్లీ' విజయంతో మంచి జోష్ మీదున్నారు హీరో సంతోష్ శోభన్. ఈ నేపథ్యంలో నెక్ట్స్ సినిమా షూటింగ్‌కి ఆయన సిద్ధమవుతున్నారు. సినిమా పేరు 'సత్తిబాబు పరలోక యాత్ర'. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఏఆర్ ఫిల్మ్స్ సంస్థ తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. 'స్వాతిముత్యం'ఫేం లక్ష్మణ్ కె.కృష్ణ దర్శకుడు.

కంప్లీట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రూపొందనున్నదని, జూన్ తొలివారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని, 'కపుల్ ఫ్రెండ్లీ' తర్వాత యూవీ క్రియేషన్స్ నుంచి వస్తున్న ఈ చిత్రం సంతోష్‌శోభన్‌కి మరో బ్లాక్‌బస్టర్ అవుతుందని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు తెలియాల్సివుంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com